

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 84 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 23, ఫిబ్రవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# పద్ధతి తప్పుతున్న పాలకులు !

- పద్ధతి తప్పుతున్న పాలకులు
- వేధింపులే ప్రాముఖ్యం అనుకుంటున్నారు
- బాధ్యతలు మరిచి ప్రవర్తిస్తున్నారు
- అధికారం వ్యక్తిగతమా సేవ కోసమా
- తిప్పించుకు చంపితే సాధించేదేముంది
- అబద్ధాల నటనలో నాట్యమాడుతున్న అధికారులు
- వేధింపులలో ప్రభుత్వాలది పావుల వంతు అధికారులది బారాన వంతు
- లెక్క పత్రాలు లేకుండా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి
- జర్నలిజాన్ని అణిచివేయాలనుకునే పాపం ఎవరిది
- ముచ్చటగా మూడు శాఖలు నిర్వీర్యం అవుతున్నాయి
- అక్రమ అరెస్టుల పర్వంలో ఆరితేరుతున్న అధికార యంత్రాంగం : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజాస్వామ్యం పక్కదారి పడుతుందనడంలో పాలకుల పాత్ర స్పష్టంగా కనిపిస్తుందని డాక్టర్ బరిగెల శివ విశ్లేషించారు. రాజ్యాధికారం దిశగా ప్రయత్నించి సఫలీకృతమైన ప్రజాప్రతినిధులందరూ రాజ్యాంగ విలువలని ఒక్కొక్కటిగా నామరూపం లేకుండా చేయడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని మండిపడ్డారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో పాలకులు అధికారులు న్యాయస్థానాలు పోలీసు వ్యవస్థలు ఏ విధంగా పనిచేయాలో విలువలతో కూడిన సందేశాలు లిఖించబడ్డాయని గుర్తుకు చేస్తూ దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న పార్టీలు అణిచివేతను ఆయుధంగా మలుచుకొని ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన పాలనను కొనసాగిస్తూనే ప్రజలకు సుపరిపాలనలు అందిస్తున్నామని తెలపడం విడ్డూరంగా ఉందన్నారు.కేంద్రంలోనైనా రాష్ట్రంలోనైనా పాలకుల ఆలోచనలు ప్రజాసేవలవైపు ఉన్నప్పుడు అధికార యంత్రాంగాలు ఇంతటి దౌర్జన్యాలకు ఎందుకు పాల్పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రజా విశ్వాసాలను చూరగొనాల్సిన ప్రభుత్వాలు పావుల శాతం ప్రజా వ్యతిరేకతను కనపరుస్తుంటే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో భారాన శాతం ప్రభుత్వ యంత్రాంగాలకు చెందిన పాలన అధికారులు ప్రభుత్వాలను

- మిగతా 2లో..

డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## జూబ్లీహిల్స్‌లో బీభత్సం సృష్టించిన స్పోర్ట్స్ కారు

- జూబ్లీహిల్స్‌లో అదుపుతప్పిన ఫెరారీ స్పోర్ట్స్ కారు
- అతివేగంతో ఇతర వాహనాలను ఢీకొట్టి బీభత్సం
- ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు
- రోడ్ నెం. 45లో భారీగా నిలిచిన ట్రాఫిక్
- ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలన్న పోలీసుల సూచన



2

## దేవాదుల పథకం పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

గోదావరి జలాలపై శాసనసభలో సమగ్ర చర్చ



5

## అక్రమ సంబంధం ఎఫెక్ట్..

ప్రియుడితో కలిసి భర్తను కడతేర్చిన భార్య

6

## చోక్కారావు దేవాదుల ప్రాజెక్టు సందర్శన

భూసేకరణకు రూ. 600 కోట్లు మంజూరు చేస్తాం : సీఎం రేవంత్ రెడ్డి

2





## ఆపరేషన్ కగార్‌లో కీలక పరిణామం

- మావోయిస్టు కీలక నేతలు లొంగుబాటు
- లొంగిపోయిన మావోయిస్టు నాయకులు దేవ్ జీ, మల్లారెడ్డి
- తెలంగాణ ఎస్ఐబీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు
- వీరితో పాటు 16 మంది లొంగుబాటు

5

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# పద్ధతి తప్పుతున్న పాలకులు

మొదటి పేజీ తరువాయి

మెప్పించడం కోసం నాయకులను మెప్పించడం కోసం ప్రజాప్రతినిధుల వద్ద మార్కులు సంపాదిస్తూ ఆయిమన్న పోస్టింగులు పొందుకోవడం కోసం ప్రజా వేధింపు చర్యలను పక్కాగా అమలుపరుస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా సాధారణ ప్రజలు అనుభవిస్తున్న బాధలు కష్టాలు వేదనలు వేధింపులు స్పష్టంగా ఒక అన్నారు.ఒకప్పుడు ప్రజాప్రతినిధులు విలువలతో కూడిన రాజకీయాలు చేసే వాళ్ళని ప్రజాస్వామ్యంలోపల రాజ్యాంగ పరిధిలో ప్రజలకు సేవ చేసే వాళ్ళని ప్రస్తుతం దేశవ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న సందర్భాల్లో ప్రజలకు ఇంకా ఎక్కువ సేవలు చేయాల్సి ఉంటుండగా రాజకీయ పార్టీల రాజకీయ నాయకుల ఆధిపత్యపు పోరు మాత్రమే ప్రజాసేవగా మలుచుకునే దుర్మార్గపు పరిస్థితులు ఏర్పాటు చేయబడుతుండడం ఎంతో విచారకరమన్నారు. దేశవ్యాప్తంగా న్యాయస్థానం పోలీసు వ్యవస్థ, ప్రభుత్వ పరిపాలన వ్యవస్థలలో దినదినం ఆచరణకు సాధ్యం కానీ విలువలతో కూడిన మార్పులు చేయయబడుతున్నాయని చివరకు న్యాయమూర్తులను శాసించే స్థాయికి ప్రభుత్వాలు పెత్తనం చెలాయిస్తున్నట్లుగా పరిపాలనల అంశాల పరంపర తెలియజేస్తుండగా ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తూ ప్రజలను టార్గెట్ చేస్తూ ప్రశ్నిస్తున్న వ్యక్తులను టార్గెట్ చేస్తూ అన్నిటికన్నా మించి మీడియాను,జర్నలిస్టులను నిర్మూలించాలనే దుర్బుద్ధిని ప్రదర్శించడంలో ఎక్కడ వెనుకాడకుండా దేశవ్యాప్తంగా పోలీసు యంత్రాంగాన్ని ప్రభుత్వాలు విపరీతంగా వాడుకుంటున్నాయని తీవ్రంగా హెచ్చరించారు.పరిపాలన అంశాల పరంగా ప్రజలకు సేవలు అందించాల్సిన సందర్భాల్లో దేశ పరిధిలో అన్ని రాష్ట్రాలలో పరిపాలన యంత్రంగాలు పూర్తిగా విఫలమవుతుండడం వల్ల ప్రజలు చేసేదేం లేక కూలి నాలి చేసుకుంటూ జీవనోపాధిని గడుపుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా 80 కోట్లకు పైన ప్రజలు ప్రభుత్వాలు అందిస్తున్న రేషన్ సరుకుల పై జీవించాల్సిన పరిస్థితులు ఏర్పడుతుండగా ప్రజల ఆర్థికపరమైన విలువలు ఇంతలా దిగజారిపోతూ దేశవ్యాప్తంగా పేదరికం ఎంత పై స్థాయికి చేరిపోతుందో ప్రజలందరూ అర్థం చేసుకోవాలన్నారు. నామరూపంలేని ఉద్యోగ ప్రకటనలు ఒకవైపు దేశంలోని నిరుద్యోగ యువతను అథాపాతాళానికి నెట్టి వేస్తుండగా ప్రభుత్వాలు కల్పిస్తున్న అరకొర ఉద్యోగాలు మార్గమధ్యలోనే దారిమల్లుతున్నాయని తెలియజేశారు.కేవలం రాజకీయాల స్వలాభం కోసమే విద్యా విధానంలో మార్పులు సంభవింపజేస్తున్నట్లుగా కేంద్రం అవలంపిస్తున్న విద్యా విధానం స్పష్టంగా తెలియజేస్తుందన్నారు.పేద విద్యార్థులు అణగారిన విద్యార్థులు గ్రామస్థాయి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి వీలు లేకుండా విద్య మూలాలను తీవ్రమైన కఠిన తరం చేస్తూ రాజకీయ నాయకుల పిల్లలు ప్రజాప్రతినిధుల పిల్లలు కేంద్ర రాష్ట్ర మంత్రుల పిల్లలు ప్రభుత్వ ఉన్నత అధికారుల పిల్లలు బయట దేశాలలో విలాసమంతమైన జీవితాలను గడుపుతూ చదువుకుంటుండగా దేశవ్యాప్తంగా పేద బిడ్డలు మాత్రం ఉన్నత చదువులకు నోచుకోకుండా తెగ ఇబ్బంది పడుతున్నారన్నారు.అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ విద్యా ఇంచుమించు ప్రైవేట్ విద్య లాగా తయారైందని విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయడంలో అధికారులు ప్రైవేట్ విద్యా యంత్రాంగం కన్న తీవ్రమైన కఠిన తరాన్ని ప్రదర్శిస్తుండటమే కాకుండా ప్రభుత్వాలు నుండి విద్యార్థులకు రావలసిన నిధులను తీసుకురావడంలో జాప్యం చేస్తూ విద్యార్థులపై పేను బారాన్ని పెంచి వేధింపులకు పాల్పడుతున్నారని అందులో భాగంగానే సుమారుగా దేశంలో 90 వేలకు పైన పాఠశాలలు మూసి వేయబడడం ప్రభుత్వ విద్యపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుతున్న కుట్రలు స్పష్టంగా వెలుగులోకి వస్తున్నాయన్నారు.సంపన్నుల దేశమని చెప్పుకునే భారతదేశం పట్టడంత మంది పారిశ్రామికవేత్తలు వ్యాపారుల చేతల్లో కీలుబొమ్మగా మారిపోయి ఆర్థిక అసమానతలను ఎదుర్కొంటూ సంపన్నులకు దోచిపెట్టే ప్రభుత్వాలుగా బయట దేశాలలో భారత దేశ చరిత్ర వెలుగొందుతున్నట్లు దేశ పరిపాలన నడుస్తుండడం పేద ప్రజల జీవితాలపై తీరని నిరాశను మిగిలిస్తుందన్నారు.విలువలతో కూడిన రాజకీయాలను చూడడం సంవత్సరాలు గడిచిపోతుండగా లగ్జరీ జీవితాలకు అలవాటు పడుతున్న పాలకులు ప్రజా సొమ్ముతో విలాసవంతమైన పరిపాలన చేయడం కోసం ఎక్కువ సొమ్మును ఖర్చులకు వాడుతున్నారని చాలాచోట్ల వేల కోట్ల రూపాయలు దుబారాగా ఖర్చు చేయబడుతుండడం ఎంతో బాధాకరమన్నారు.నాయకులు సాధారణవంతమైన జీవితాన్ని అనుభవించే స్థితి నుండి సుసంపన్నమైన జీవితాలను గడపడం కోసం పరిపాలనను వాడుకుంటున్నారని దానినే నాయకుల విలాసవంతమైన కార్యక్రమాల కోసం ఉపయోగించుకుంటున్నారని గుర్తు చేశారు.తిరగబడుతున్న నాయకులపై తిరగబడుతున్న ఉద్యమకారులపై తిరగబడుతున్న ప్రజలపై వందల సంఖ్యలో పోలీసులు దాడి చేస్తుండడం వేల సంఖ్యలో అక్రమ అరెస్టులు చేయిస్తుండడం ఇదేం పాలనలో అర్థం కాక దేశ ప్రజలు తల పట్టుకుంటున్నారన్నారు. మట్టుకైతే ప్రభుత్వాలు ప్రజల కొరకు నిజాయితీగా పనిచేసినప్పుడు ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను సకాలంలో నెరవేర్చినపుడు ఉద్యమాలు గానీ ప్రజా వ్యతిరేకత గాని ప్రతిపక్షాల పోరాటాలు గానీ ఎందుకు అడ్డగించబడతాయంటూ గుర్తు చేశారు.జనం మధ్యలో సేవ చేయలేని నాయకులు వందల సంఖ్యలో వేల సంఖ్యలో పెరిగిపోతూనే ఉన్నారని వాటి వల్ల మాత్రమే ప్రజాసేవ కుంటుపడుతుండడం గమనించదగ్గ విషయం అన్నారు.స్థానిక ప్రాంతాల్లో గెలుపొందుతున్న నాయకులందరూ జాతీయ నాయకులుగా వాళ్లకు వాళ్లే ఫీల్ అవుతూ రాష్ట్రాలను వదిలిపెట్టి దేశాన్ని ఉద్ధరిద్దామనే క్రమంలో రాష్ట్రాల విలువలను దేశానికి తాకట్టు పెడుతూ రాష్ట్రాల నిధులను దేశానికి దోచిపెడుతూ కేంద్ర ప్రభుత్వం నీడలో పనిచేస్తున్నట్లుగా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా రాష్ట్రస్థాయిలోని నిధులను దుర్వినియోగపరుస్తుండడమే కాకుండా ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించుకోవడం కోసం పలు రకాల అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.దేశవ్యాప్తంగా ప్రభుత్వంలో ఉంటున్న నాయకుల ఆస్తులపై ప్రజా ప్రతినిధుల ఆస్తులపై ఎందుకు విచారణలు జరగడం లేదంటూ నిలదీశారు.న్యాయస్థానాలను స్వేచ్ఛగా పనిచేయనివ్వకుండా పోలీస్ యంత్రాంగాలను కేవలం అణిచివేత కోసం మాత్రమే ఉపయోగించుకుంటుండగా ప్రభుత్వాలలో పాలన అధికారుల పాత్ర ప్రజా సేవకు దగ్గరగా ఉండాల్సిన పరిస్థితుల నుండి ప్రజలను చీదరించుకునే స్థాయికి చేరుతుండడం ప్రభుత్వాలకు ఎంతైనా మంచిది కాదని గుర్తు చేస్తూ మేము ఇదే చేస్తాం మమ్మల్ని ప్రశ్నించే వాళ్లు మమ్మల్ని విమర్శించే వాళ్ళు మమ్మల్ని వ్యతిరేకించే వాళ్ళు రాష్ట్ర పరిధిలో గాని దేశ పరిధిలో గాని ఉండకూడదు అనే సూత్రాన్ని బలంగా ప్రయోగిస్తూ అదే సూత్రంపై అణిచివేతను అక్రమ దాడులను బెదిరింపులను ఆయుధాలుగా మలుచుకొని కేంద్ర రాష్ట్ర పాలిత ప్రాంతాలను ప్రభుత్వాలు గుప్పిల్లోకి తీసుకొని ప్రజలను బెదిరించడం ప్రతిపక్ష నాయకులను అణిచివేయడం ఇకనైనా మానుకోవాలని లేదంటే ప్రజలు గుణపాఠం చెప్పే రోజు చరిత్రహీనతను అనుభవించాల్సి వస్తుందన్న సంగతిని ఎవరు మర్చిపోవద్దన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును అక్రమ కేసుల్లో ఇరికిస్తూ అణిచివేయడానికి ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు పడుతున్న ప్రయాస అంతా ఇంతా కాదని గుర్తు చేశారు.పాలకులు చేస్తున్నవే ప్రభుత్వ అధికారులు అనుసరిస్తాం ఆచరిస్తాం అమలుపరుస్తామంటే ప్రజాస్వామ్య విలువలు ఎటుపోవాలంటూ గుర్తు చేశారు.ప్రభుత్వాలు మారాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు ప్రస్తుత అధికారుల హోదాలో ప్రభుత్వాల కొమ్ముకాస్తున్న అధికారుల పరిస్థితి ఏమైపోవాలో ఒక్కసారిగా గుర్తించండి అంటూ హెచ్చరించారు.ప్రజలకు సన్నిహితంగా ప్రజాస్వామ్యానికి సన్నిహితంగా రాజ్యాంగానికి లోబడి పని చేసిన ప్రభుత్వాలు గానీ పాలకులు గానీ అధికారులు గానీ చెక్కుచెదరని ముద్ర వేసుకొని గర్వంతో కూడిన జీవితాన్ని కొనసాగిస్తున్నారని అలాంటి జీవితాలను గడుపుతున్న ప్రభుత్వాలు నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రస్తుత దినాల్లో ఎంతమంది ఉన్నారో మనస్సాక్షిని ప్రశ్నించుకోండి అంటూ హితవు పలికారు.ఇరు రాష్ట్రాల్లో జర్నలిజంపై ఉక్కు పాదం మోపుతున్న మంత్రులు రాబోయే ప్రత్యక్ష ఎన్నికల్లో భయంకరమైన మూర్యం చెల్లించుకుంటారన్నా సంగతిని మర్చిపోవద్దు అంటూ సూటిగా హెచ్చరించారు.

## చొక్కారావు దేవాదుల ప్రాజెక్టు సందర్శన

**భూసేకరణకు రూ. 600 కోట్లు మంజూరు చేస్తాం**

**సీఎం రేవంత్ రెడ్డి**





**ములుగు జిల్లా / తుపాకులగూడెం, 22 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లాలోని జే చొక్కారావు దేవాదుల ప్రాజెక్టు సందర్శన సందర్భంగా నిర్వహించిన పనుల పురోగతి సమీక్ష సమావేశంలో ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రిని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణ శాఖల మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అధికారులు ప్రాజెక్టు పురోగతిపై ముఖ్యమంత్రికి వివరాలు అందజేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ జే చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం (జె.సి.ఆర్.డి.ఎల్.ఐ.ఎస్)లో భాగంగా భూసేకరణ కోసం జూన్ 2వ తేదీలోపు రూ.600 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలకల్లా అన్ని అంచనాలను ప్రభుత్వం ముందుంచి ఆమోదం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేవాదుల పంప్ హౌస్‌ను పరిశీలించిన అనంతరం సీఎం మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. నెలరోజుల్లోపు పంప్ మరమ్మతు పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మార్చిలో జరిగే మంత్రివర్గ సమావేశంలో అన్ని అంచనాలకు ఆమోదం తెలుపుతామని పేర్కొన్నారు. శాసనసభ సమావేశాల సమయంలో దేవాదుల ఎత్తిపోతల పథకంపై ప్రజాప్రతినిధులు, అధికారులతో కమిటీ హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణలోని అన్ని ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. భూములు కోల్పోయిన వారికి గ్రీన్ ఛానెల్ ద్వారా పరిహారం నిధులు మంజూరు చేస్తామని, భూసేకరణలో జాప్యం వల్ల ప్రాజెక్టుల పనులు ఆగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యూట్యూబర్ శ్రీనివాస్ హత్య కేసులో బిగ్ ట్విస్ట్.. స్నేహితుడే సూత్రధారి!


**రచయిత బొగ్గుల శ్రీనివాస్ మృతి కేసును ఛేదించిన పోలీసులు**

**ఆర్థిక వివాదాలతో స్నేహితుడే కిరాయి ఇచ్చి హత్య చేయించినట్టు నిర్ధారణ**

**ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహంతో కారును పాలేరు జలాశయంలోకి తోసివేత**

**ప్రధాన నిందితుడైన స్నేహితుడితో పాటు ముగ్గురు కిరాయి హంతకుల అరెస్ట్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



రచయిత, యూట్యూబర్ బొగ్గుల శ్రీనివాస్ మృతి కేసు మిస్టరీని తెలంగాణ పోలీసులు ఛేదించారు. ఆర్థిక లావాదేవీల విషయంలో తేడాలు రావడంతో ఆయన స్నేహితుడే కిరాయి హంతకులతో ఈ దారుణానికి పాల్పడినట్టు తేల్చారు. ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహంతో ఉన్న కారును జలాశయంలోకి తోసేసినట్టు నిర్ధారించారు. ఈ కేసుకు సంబంధించి శ్రీనివాస్ స్నేహితుడితో పాటు మరో ముగ్గురు కిరాయి హంతకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే, ఖమ్మం జిల్లాలోని పాలేరు జలాశయంలో ఫిబ్రవరి 14న ఓ కారు పడి ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ప్రమాదం జరిగిన సమయంలో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి బయటకు దూకి పారిపోయినట్టు అక్కడి మత్స్యకారులు తెలిపారు. కారును బయటకు తీసి చూడగా, అందులో శ్రీనివాస్ (48) మృతదేహం లభించింది. ఆయన తలపై గాయాలు ఉండటంతో పోలీసులు అనుమానించారు. మృతుడు ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా అల్లూరు గ్రామ వాసిగా గుర్తించారు. 2014లో 'పవన్ కల్యాణ్ హఠావో-పాలిటిక్స్ బచావో' అనే పుస్తకం ప్రచురించిన తర్వాత శ్రీనివాస్ వార్తల్లోకి ఎక్కారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఇది హత్యేనని అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు ఆ కోణంలో దర్యాప్తు చేపట్టారు. వారం రోజుల్లోనే కేసులో పురోగతి సాధించి, శ్రీనివాస్ స్నేహితుడు వేణుమాధవరెడ్డితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పి. కోటేశ్వరరావు, షేక్ అబ్దుల్ హఫీజ్, అజ్మత్ అలీ అనే ముగ్గురు కిరాయి హంతకులను అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం, కొన్ని లావాదేవీల కోసం తన జీఎస్టీ ఖాతాను వాడుకునేందుకు శ్రీనివాస్... మాధవరెడ్డికి అనుమతి ఇచ్చారు. అయితే, జీఎస్టీ బకాయిల విషయంలో అధికారుల నుంచి శ్రీనివాస్‌కు నోటీసులు రావడంతో, ఒప్పందం ప్రకారం ఆ డబ్బు చెల్లించాలని మాధవరెడ్డిపై శ్రీనివాస్ ఒత్తిడి పెంచారు. దీంతో అతడిని అడ్డు తొలగించుకోవాలని మాధవరెడ్డి నిర్ణయించుకుని, కిరాయి హంతకులను రంగంలోకి దించాడు. విజయవాడ వెళుతున్న శ్రీనివాస్‌ను నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి వద్ద కారులోనే హత్య చేశారు. ఆ తర్వాత నేరాన్ని కప్పిపుచ్చేందుకు మృతదేహంతో సహా కారును పాలేరు జలాశయంలోకి తోసేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు.

## థాంక్యూ ఫిల్మ్‌ఫేర్..

### బెస్ట్ యాక్టర్ అవార్డుపై అల్లు అర్జున్ స్పందన

**కొచ్చిలో ఘనంగా జరిగిన 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల వేడుక**

**'పుష్ప 2: ది రూల్' చిత్రానికి ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ ఎంపిక**

**ఏడో ఫిల్మ్‌ఫేర్ అవార్డుతో మెగాస్టార్ చిరంజీవి రికార్డును సమం**

**అభిమానులకు ఈ పురస్కారాన్ని అంకితమిచ్చిన అల్లు అర్జున్**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్‌లో 'పుష్ప 2: ది రూల్' చిత్రానికి గాను ఉత్తమ నటుడి (తెలుగు) అవార్డును గెలుచుకున్నారు. దక్షిణాది చలనచిత్ర పరిశ్రమకు ప్రతిష్ఠాత్మకంగా భావించే ఈ అవార్డుల ప్రదానోత్సవం కేరళలోని కొచ్చి నగరంలో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు దక్షిణాది సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ పురస్కారం అందుకోవడంపై అల్లు అర్జున్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. "ఈ అద్భుతమైన గౌరవాన్ని అందించిన ఫిల్మ్‌ఫేర్‌కు ధన్యవాదాలు. నన్ను ప్రత్యేకంగా అభిమానించే ఈ గడ్డపై అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. అందరి ఆశీర్వాదాలకు నేను వినమ్రతతో ఉన్నాను. నాపై అనంతమైన ప్రేమను కురిపిస్తున్న నా అభిమానులందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నాను" అని పేర్కొన్నారు. అల్లు అర్జున్‌కు ఇది ఏడో ఫిల్మ్‌ఫేర్ అవార్డు కావడం విశేషం. దీంతో అత్యధిక ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్న నటుడిగా మెగాస్టార్ చిరంజీవి నెలకొల్పిన రికార్డును అల్లు అర్జున్ సమం చేశారు.

## జూబ్లీహిల్స్‌లో బీభత్సం సృష్టించిన స్పోర్ట్స్ కారు

**జూబ్లీహిల్స్‌లో అదుపుతప్పిన ఫెరారీ స్పోర్ట్స్ కారు**

**అతివేగంతో ఇతర వాహనాలను ఢీకొట్టి బీభత్సం**

**ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు**

**రోడ్ నెం. 45లో భారీగా నిలిచిన ట్రాఫిక్**

**ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలన్న పోలీసుల సూచన**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఆదివారం ఓ ఫెరారీ స్పోర్ట్స్ కారు బీభత్సం సృష్టించింది. అతివేగంతో ప్రయాణిస్తున్న ఈ కారు రోడ్ నెం. 45లో అదుపుతప్పి పక్క రోడ్లోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో పలు కార్లు, బైక్‌లను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటన సినీ నటుడు నందమూరి బాలకృష్ణ నివాసానికి సమీపంలో చోటుచేసుకుంది. ప్రమాదం ధాటికి వాహనాలు నుజ్జునుజ్జవగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా రోడ్డుపై వాహనాలు అడ్డదిడ్డంగా పడిపోవడంతో రోడ్ నెం. 45లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే చర్యలు చేపట్టారు. రోడ్ నెం. 45 నుంచి కేబుల్ బ్రిడ్జి వైపు, అలాగే కేబుల్ బ్రిడ్జి నుంచి రోడ్ నెం. 45 వైపు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్‌ను మళ్లించారు. వాహనదారులు ఈ మార్గాలను తప్పించి ప్రత్యామ్నాయ రూట్లలో ప్రయాణించాలని పోలీసులు సూచించారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యూనియన్ల ప్రతిపాదనల మేరకే అక్రిడేషన్ కమిటీలు: మంత్రి పొంగులేటి హామీ

**ఖమ్మం, 22 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల అక్రిడేషన్ సమస్యలపై కీలక హామీలు ఇచ్చారు. యూనియన్ల ప్రతిపాదనల మేరకే జిల్లా అక్రిడేషన్ కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టియూడబ్ల్యూజె - ఐజెయూ నాయకుల బృందం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామ్ నారాయణ సారథ్యంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేసింది. రాష్ట్రంలో 44,709 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ప్రస్తుత జి.ఓ ప్రకారం చూస్తే 50 శాతం కార్డులు కూడా రాకపోవచ్చనే గందరగోళం నెలకొన్నట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఫ్రీలాన్సర్, వెటరన్ జర్నలిస్టులకు విధించిన నిబంధనలు క్లిష్టంగా ఉన్నాయని, అక్రిడేషన్ వెబ్‌సైట్‌లో అడిగే వివరాలు అనుకూలంగా లేవని పేర్కొన్నారు. వెబ్‌సైట్ ఫార్మాట్ సులభతరం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గతంలో రిజిస్టర్డ్ యూనియన్ సిఫార్సుతో కమిషనర్ కార్యాలయం సభ్యులను ఆమోదించి జిల్లా కమిటీలను ఏర్పాటు చేసేదని, ప్రస్తుతం ఆ అధికారాన్ని కలెక్టర్లకు ఇవ్వడం సరైన పద్ధతి కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. పాత సాంప్రదాయాన్నే కొనసాగించాలని కోరారు. పెద్ద పత్రికలు, శాటిలైట్ చానల్స్, డెస్క్ జర్నలిస్టుల కార్డులు తగ్గించే పరిస్థితి ఉందని, చిన్న పత్రికలు, కేబుల్ చానల్స్ ప్రతినిధులకు అన్యాయం జరుగుతుందనే ఆందోళన ఉందని యూనియన్ నేతలు వివరించారు. గతంలో కార్డులు పొందిన వారు ఈసారి అవకాశాలు కోల్పోతామనే భయంతో ఉన్నారని తెలిపారు. ఈ అంశాలపై సుమారు 20 నిమిషాల పాటు చర్చించిన అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



సానుకూలంగా స్పందించారు. యూనియన్ల ప్రతిపాదనల మేరకే అక్రిడేషన్ కమిటీలను ఏర్పాటు చేస్తామని, అక్రిడేషన్ వెబ్‌సైట్‌ను సరళీకరణ చేస్తామని, దరఖాస్తుల గడువును మరో నెల రోజులు పొడిగిస్తామని ప్రకటించారు. అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ ఘన విజయం : 86 పతకాలతో మూడో స్థానం


**హైద్రాబాద్, 22 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**

సైబరాబాద్ వేదికగా నిర్వహించిన నాల్గవ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో వరంగల్ పోలీస్ కమీషనరేట్ క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 86 పతకాలను సాధించి పతకాల పట్టికలో మూడో స్థానంలో నిలిచారు. ఆరు రోజుల పాటు ఉత్సాహభరితంగా సాగిన ఈ క్రీడలు శనివారం రాత్రి ముగిశాయి. వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు సాధించిన 86 పతకాల్లో 12 స్వర్ణాలు, 25 రజితాలు, 49 కాంస్య పతకాలు ఉన్నాయి. ముఖ్యంగా అర్చరీ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులు ఐదు బంగారు పతకాలతో సహా మొత్తం 13 పతకాలు సాధించి తమ ఆధిపత్యాన్ని చాటారు. జూడో విభాగంలో నాలుగు రజిత పతకాలు సాధించి జూడో చాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచి ట్రోఫీ అందుకున్నారు. అదేవిధంగా బాక్సింగ్, ఆర్మ్ రెజ్లింగ్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, టగ్ ఆఫ్ వార్, సైక్లింగ్, స్విమ్మింగ్, హాకీ తదితర విభాగాల్లో కూడా గతంతో పోలిస్తే మెరుగైన ప్రదర్శన చేశారు. ప్రత్యేకంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ స్వయంగా పాల్గొని కాంస్య పతకం సాధించడం క్రీడాకారులకు ప్రేరణగా నిలిచింది.




ఆయన అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకతే ఈ విజయానికి ప్రధాన కారణమని క్రీడాకారులు అభిప్రాయపడ్డారు. అలాగే పోలీస్ చరిత్రలో తొలిసారిగా ఫుట్‌బాల్ విభాగంలో కాంస్య పతకం సాధించడం మరో విశేషంగా నిలిచింది. ఈ విజయంతో వరంగల్ కమిషనరేట్ క్రీడాకారుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో ఘన విజయాన్ని సాధించిన వరంగల్ కమిషనరేట్‌కు అన్ని వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# కాకతీయ యూనివర్సిటీ స్వర్ణోత్సవ వేడుకల్లో వైభవంగా చేపురి శ్రీరామ్ శతావధానం





**వరంగల్, 22 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

“ప్రపంచ భాషలకన్నా తెలుగు భాష గొప్పది” అని వరంగల్--నల్లగొండ--ఖమ్మం జిల్లాల టీచర్ నియోజకవర్గ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి స్పష్టం చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ సంబరాల సందర్భంగా విశ్వవిద్యాలయ తెలుగు విభాగం మరియు వరంగల్ కాకతీయ పద్య కవితా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22 నుంచి 24 వరకు మూడు రోజులపాటు నిర్వహిస్తున్న “చేపురి శ్రీరామ్ శతావధానం” కార్యక్రమం ఆదివారం ఉదయం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగు భాషకే అవధాన ప్రక్రియ వంటి విశిష్ట సాహిత్య సంప్రదాయం ఉందని పేర్కొన్న ఆయన, భాష స్థాయిని తగ్గించకుండా దాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భాషపై విద్యార్థుల ప్రభావం అధికంగా ఉంటుందని, తెలుగు బోధన ద్వారా మానసిక పరిపక్వత పెంపొందుతుందని తెలిపారు. మనలోని జ్ఞానాన్ని వెలికితీయడానికి అవధానం ఒక సాహసోపేతమైన ప్రక్రియ అని, పాండిత్యంలో వ్యాపార దృక్పథం ఉండకూడదని సూచించారు. ప్రతి ఒక్కరి అభిరుచిని గౌరవిస్తూ భాషను జీవంతో ఉంచాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ అవధాన ప్రక్రియ గతంలో విశేష ప్రాచుర్యం పొందిందని చెప్పారు. కవులకు, కళలకు వరంగల్ కేంద్రంగా నిలిచిందని, పద్య కవిత్వంపై పట్టు అవధానానికి మూలాధారం అని పేర్కొన్నారు. స్వర్ణోత్సవ సంవత్సరంలో శతావధానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి తెలుగు వర్ణమాల వైభవాన్ని వివరించగా, పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు కృత్రిమ మేధస్సు యుగంలో శతావధానం వంటి ఏకాగ్రతను పెంపొందించే కార్యక్రమాలు అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. తెలుగు మేధస్సును ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప సాహిత్య ప్రక్రియ శతావధానం అని పేర్కొన్నారు. గిరిజా మనోహర్ బాబు యువతకు అవధాన ప్రక్రియను మరింత పరిచయం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించగా, మరుమాముల దత్తాత్రేయ శర్మ శతావధానం వరంగల్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన సాహిత్య ప్రక్రియ అని కొనియాడారు. నారుమంచి అనంత శర్మ పద్య బాణాలను ఎక్కుపెట్టే కళే అవధానం అని వ్యాఖ్యానించారు. ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక వాది గట్టు మహేష్ బాబు కాకతీయుల కాలం నాటి శతావధాన సంప్రదాయాన్ని పరిరక్షించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు డాక్టర్ కర్రే సదాశివతో పాటు వందమందికి పైగా పృచ్ఛకులు, సాహిత్యాభిమానులు, విద్యార్థులు, అతిథులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ శతావధానం సాహిత్యరసికులకు అరుదైన మేధోపరమైన అనుభూతిని అందించనుంది.

## వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించిన సంగీత దర్శకుడు ఎస్ తమన్





**వరంగల్, 22 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలోని చారిత్రక ప్రాధాన్యత గల శ్రీ భద్రకాళీ దేవస్థానంను ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్ తమన్ ఆదివారం సందర్శించారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన తమన్ కి ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, మోత్కురి మయూరి రామేశ్వరరావు, అనంతుల శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు ఘన స్వాగతం పలికారు. పూజానంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు. అలాగే ప్రముఖ టెలివిజన్ హాస్యనటుడు రాకింగ్ రాకేష్ కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారి దర్శనం పొందారు. ఆలయ పరిసరాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి.

## సమస్యల పరిష్కారానికే “మన వాడకు మన నాయిని” కార్యక్రమం

రెండేళ్ల ప్రగతి - భవిష్యత్ అభివృద్ధికి కార్యాచరణ





**కాజీపేట, 22 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో “మన వాడకు మన నాయిని” కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం, రానున్న రోజుల్లో చేపట్టబోయే పనులపై కార్యాచరణ రూపొందించడం ఈ కార్యక్రమం ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. ఆదివారం కాజీపేట 47వ డివిజన్‌లో మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్లుతో కలిసి విస్తృత పర్యటన నిర్వహించారు. పలు కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. బూడిదగడ్డ ఈ.ఎల్.సి లోకో షెడ్ ప్రాంతంలో పైభాగం నుంచి వచ్చే నీరు సరైన డ్రైనేజీ లేక ఇబ్బందులు కలుగుతున్నట్లు గుర్తించారు. డ్రైనేజీ వెడల్పు పెంపుతో పాటు కొత్త డ్రైనేజీ నిర్మాణానికి రైల్వే శాఖ అధికారులతో సమన్వయం చేసి అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. తదుపరి కడిపికొండ రైల్వే బ్రిడ్జి రోడ్డు మరమ్మత్తులు, సమీప చెరువును పరిశీలించారు. బోడగుట్టలో నిర్మాణం పూర్తి చేసిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. చెరువు పరిసర ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల పరిస్థితిని సమీక్షించి తక్షణమే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఇంపీరియల్ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ పనులను త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి ఆలస్యం సహించబోమని స్పష్టం చేశారు. ఇంపీరియల్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో బూత్ కమిటీ సభ్యులు, ఏజెంట్లతో సమావేశమై ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం తమ బాధ్యత అని తెలిపారు. 26 డివిజన్‌లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సమస్యల పరిష్కారానికే "మన వాడకు మన నాయిని" కార్యక్రమం

**రెండేళ్ల ప్రగతి - భవిష్యత్ అభివృద్ధికి కార్యాచరణ**

**కాజీపేట, 22 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో "మన వాడకు మన నాయిని" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం, రానున్న రోజుల్లో చేపట్టబోయే పనులపై కార్యాచరణ రూపొందించడం ఈ కార్యక్రమం ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. ఆదివారం కాజీపేట 47వ డివిజన్‌లో మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి విస్తృత పర్యటన నిర్వహించారు. పలు కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. బూడిదగడ్డ ఈ.ఎల్.సి లోకో షెడ్ ప్రాంతంలో పైభాగం నుంచి వచ్చే నీరు సరైన డ్రైనేజీ లేక ఇబ్బందులు కలుగుతున్నట్లు గుర్తించారు. డ్రైనేజీ వెడల్పు పెంపుతో పాటు కొత్త డ్రైనేజీ నిర్మాణానికి రైల్వే



శాఖ అధికారులతో సమన్వయం చేసి అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. తదుపరి కడిపికొండ రైల్వే బ్రిడ్జి రోడ్డు మరమ్మత్తులు, సమీప చెరువును పరిశీలించారు. బోడగుట్టలో నిర్మాణం పూర్తి చేసిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. చెరువు పరిసర ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల పరిస్థితిని సమీక్షించి తక్షణమే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఇంపీరియల్ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ పనులను త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి ఆలస్యం



సహించబోమని స్పష్టం చేశారు. ఇంపీరియల్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో బూత్ కమిటీ సభ్యులు, ఏజెంట్లతో సమావేశమై ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం తమ బాధ్యత అని తెలిపారు. 26 డివిజన్‌లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ 9వ వార్షిక సమావేశం ఘన ముగింపు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకతీయ విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**




**హన్మకొండ, 22 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం హ్యూమానిటీస్ భవనం సెమినార్ హాల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన "తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ 9వ వార్షిక సమావేశం" ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశానికి యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైస్-చాన్సలర్ మాట్లాడుతూ, "సమాజం చరిత్రపై ఆధారపడి ఉంది. విలువలను మనం చరిత్ర నుంచే గ్రహించాలి; మనకు మార్గదర్శనం చేసేది చరిత్రే" అని పేర్కొన్నారు. చరిత్రకు అనేక సజీవ సాక్ష్యాలు ఉన్నాయని, వాటిని వెలికితీసి ప్రాచుర్యంలోకి తీసుకురావడం ద్వారా నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. చరిత్ర ద్వారా ఆనాటి జీవన విధానం, ప్రజల సంస్కృతి, వారసత్వం గురించి స్పష్టమైన అవగాహన పొందవచ్చని తెలిపారు. మానవ పరిణామ క్రమంలో సంభవించే మార్పులను చరిత్ర ద్వారానే సరిగా అర్థం చేసుకోవచ్చని పేర్కొంటూ, ఆధునిక మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు మరియు చరిత్రకారులు పరస్పర సమన్వయంతో పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు పరిశోధనలపై మరింత దృష్టి సారించి, నిజమైన చరిత్రను వెలికితీయడంలో పాత్ర వహించాలని సూచించారు. తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్ ఆచార్య ఈ. సుధారాణి మాట్లాడుతూ, చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను వెలికితీయాలని విద్యార్థులను కోరారు. చరిత్ర అధ్యయనం ద్వారా సమాజానికి సానుకూల మార్గదర్శకత్వం అందించవచ్చని అన్నారు. జనరల్ సెక్రటరీ అంకం జయప్రకాశ్ వివరాలు అందిస్తూ, ఈ సమావేశంలో మొత్తం 105 పరిశోధన పత్రాలు సమర్పించబడ్డాయని తెలిపారు. 3 స్మారక ఉపన్యాసాలు, 5 సాంకేతిక సమావేశాలు నిర్వహించబడినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా న్యూ ఢిల్లీ, పుణే, సిక్కిం, కొల్కతా, పాండిచ్చేరి, కుప్పం, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి ప్రముఖ చరిత్రకారులు, అధ్యాపకులు పాల్గొని తమ పరిశోధన పత్రాలను సమర్పించినట్లు వెల్లడించారు. విభాగాధిపతి డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య వెంకట్రాజం, ఆచార్య కే. విజయ బాబు, ఆచార్య వరలక్ష్మి, డాక్టర్ గాజుల దయాకర్, డాక్టర్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా చరిత్ర పరిశోధనలకు కొత్త దిశానిర్దేశం లభించిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## వరంగల్‌లో 2వ తరగతి విద్యార్థుల ఎఫ్‌ఎల్‌ఎన్ సామర్థ్యాల అంచనా సర్వే




**వరంగల్, 22 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 2వ తరగతి విద్యార్థుల ప్రాథమిక చదువు-లెక్కల (ఎఫ్‌ఎల్‌ఎన్ -- ఫౌండేషనల్ లీటరసీ అండ్ న్యూమరసీ) సామర్థ్యాలను అంచనా వేయడానికి స్టేట్ కౌన్సిల్ అఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ తెలంగాణ (ఎస్.సి.ఈ.ఆర్.టి) ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వే చేపట్టబడుతోంది. సర్వే నిర్వహణలో భాగంగా డి.ఎడ్, బి.ఎడ్ విద్యార్థులకు ఫిబ్రవరి 23, 24 తేదీలలో రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఖిలా వరంగల్ మండలం పరిధిలోని జి.హెచ్.ఎస్ రంగశాయిపేట పాఠశాలలో ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు రిసోర్స్ పర్సన్లు శిక్షణ అందించనున్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న డి.ఎడ్ / బి.ఎడ్ విద్యార్థులను ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా నియమించి, ఎస్.సి.ఈ.ఆర్.టి ఎంపిక చేసిన మొత్తం 53 పాఠశాలల్లో 2వ తరగతి విద్యార్థుల తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మరియు గణిత విషయాల్లోని ప్రాథమిక నైపుణ్యాలను పరీక్షించనున్నారు. ఈ అంచనా ప్రక్రియ ఫిబ్రవరి 25, 26, 27 తేదీలలో కొనసాగనుంది. విద్యార్థుల పనితీరును "ఖుఅస్త్రవతీఱఅవ -ూజూజూ" ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. ఈ సర్వే ద్వారా జిల్లాలో ప్రాథమిక స్థాయి విద్యార్థుల చదువు-లెక్కల నైపుణ్యాల స్థితిని సమగ్రంగా అంచనా వేసి, భవిష్యత్ విద్యా ప్రణాళికలకు దిశానిర్దేశం చేయడం లక్ష్యమని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. జిల్లాలో ప్రాథమిక విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఈ సర్వే కీలకంగా ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

## కర్ణాటక దళిత హోంమంత్రి పరమేశ్వర్ నియోజకవర్గంలో బతికే ఉన్న అంటరానితనం

**ఒక గ్రామస్థుడు దేవుడిగా నటించి దళిత జంటను గుడి నుంచి బయటకు వెళ్లగొట్టిన దారుణ ఘటన**





**తుమకూరు జిల్లా (కర్ణాటక) జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్ర దళిత హోంమంత్రి డాక్టర్ జి. పరమేశ్వర్ నియోజకవర్గంలో అంటరానితనం ఇప్పటికీ సజీవంగా ఉంది. తన మీద దేవుడు ఉన్నాడని నటించి ఒక గ్రామస్థుడు ఒక దళిత నూతన వధూవరును ఆలయం నుంచి బయటకు పంపిన దారుణ సంఘటన జరిగింది. తుమకూరు జిల్లా తురువేకెరె తాలూకాలోని అరసమ్మ ఆలయంలో ఈ సంఘటన జరిగింది మరియు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కొత్తగా పెళ్లైన ఒక జంట గుడికి వెళ్ళారు. ఆ సమయంలో, గుడి లోపల ఉన్న ఒక వ్యక్తి ఆ జంటను గుడిలోకి అనుమతించలేదు. ఆ తర్వాత, తన మీద దేవుడు ఉన్నాడని నటిస్తూ, దళిత కుటుంబాన్ని బయటకు తోసేశాడు. "దళితులుగా మీరు గుడి లోపలికి రాకూడదు, మీరు పూజలు చేయకూడదు" అని బెదిరించాడు. దేవుడిలా ప్రవర్తించిన నిందితుడిని నారాయణప్పగా గుర్తించారు, అతను నూతన వధూవరులను తిట్టి, "వెళ్లిపో" అని అవమానించాడు. ఆశ్చర్యకరంగా, దళిత వర్గానికి చెందిన నూతన వధూవరులను అవమానిస్తున్నప్పటికీ, గ్రామంలోని ఇతర అగ్ర కులాల స్త్రీలు మరియు పురుషులు అక్కడ నిలబడి, సిగ్గు లేకుండా నవ్వుతున్నట్లు వీడియో చూపిస్తుంది. ఇంతలో, గ్రామస్తుల ప్రవర్తనతో విసిగిపోయిన ఆ జంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు మరియు ఈ విషయంలో తురువేకెరె పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది. ఫిర్యాదు ఆధారంగా నారాయణప్ప, ప్రభ, కాంతన్న, అమూల్య, పుట్టెగౌడ, పద్మ, తదితరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దేవుడిలా వ్యవహరిస్తున్న నారాయణప్పను పోలీసులు అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి మిగిలిన వారి కోసం వెతుకుతున్నారు.

## హనుమకొండలో కార్పొరేటర్‌పై హత్యాయత్నం కేసు నమోదు

**హన్మకొండ, ఫిబ్రవరి 22, 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హనుమకొండలో కార్పొరేటర్‌పై హత్యాయత్నం కేసు నమోదైంది. కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైం నం. 77/2026గా భారతీయ న్యాయసంహిత (బిఎన్ఎస్) సెక్షన్లు 126(2), 109(1) ఆర్/డబ్ల్యూ 3(5) కింద పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, ఈ ఘటన ఆదివారం సాయంత్రం రెడ్డిపురం శివారు ప్రాంతంలో చోటుచేసుకుంది. యాదవ నగర్‌కు చెందిన నీతుల రఘు (42) ఫిర్యాదు మేరకు, తన కాలనీలో బొడ్రాయి ఏర్పాటు విషయమై నిర్వహించిన సమావేశానికి సమాచారం ఇవ్వలేదని ఆగ్రహించిన బొంగు అశోక్ వాగ్వాదానికి దిగినట్లు పేర్కొన్నారు. అనంతరం రఘు తన సోదరుడు లక్ష్మణ్‌తో కలిసి వ్యవసాయ భూమి వద్ద ఉండగా, కార్పొరేటర్ అశోక్‌తో పాటు లింగంపల్లి కుమార్ అక్కడికి వచ్చి కత్తితో దాడి చేసినట్లు ఆరోపించారు. రఘును కాపాడేందుకు మధ్యలో వచ్చిన లక్ష్మణ్‌కు చేతికి గాయాలయ్యాయి. బాధితులు అక్కడి నుంచి తప్పించుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పిఎస్ఆర్ గార్డెన్స్ వద్ద ట్రాఫిక్ కల్లోలం

**పోలీసుల గంటల సేవలతో అదుపులోకి యాజమాన్య నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం**



**హన్మకొండ, 22 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**

ఎర్రగట్టు గుట్ట నుంచి పరకాల వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న పిఎస్ఆర్ గార్డెన్స్ వద్ద ఆదివారం తీవ్ర ట్రాఫిక్ రద్దీ నెలకొని, కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి భారీగా కార్లు తరలివచ్చినప్పటికీ, సరిపడా పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో వాహనదారులు రోడ్డుపైనే వాహనాలు నిలిపివేయడం జరిగింది. దీంతో ప్రధాన రహదారి పూర్తిగా స్తంభించి, గంటలకొద్దీ ప్రయాణికులు ఎండలోనే ఇబ్బందులు పడాల్సి వచ్చింది. చిత్రాల్లో కనిపిస్తున్నట్లుగా రహదారి ఇరువైపులా కార్లు నిలిచిపోవడంతో ఒక్క లేన్ మాత్రమే మిగిలి, రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. వాహనాల్లో చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర పనుల నిమిత్తం వెళ్లే వారు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు ద్విచక్ర వాహనదారులు పక్కదారులు ఆశ్రయించగా, మరికొందరు వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టారు. గంటల పాటు కృషి చేస్తూ రోడ్డుపై పార్క్ చేసిన వాహనాలను తొలగించి, రాకపోకలను క్రమబద్ధీకరించారు. పోలీసుల నిరంతర సేవల ఫలితంగా పరిస్థితి క్రమంగా అదుపులోకి వచ్చి, ట్రాఫిక్ సాధారణ స్థితికి చేరుకుంది. స్థానికులు పోలీసుల జోక్యాన్ని అభినందించారు. అయితే, ఈ ఘటన పిఎస్ఆర్ గార్డెన్స్ యాజమాన్య నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేసిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సరైన పార్కింగ్ సౌకర్యం లేకుండా భారీ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజా రహదారి అస్తవ్యస్తమైందని విమర్శిస్తున్నారు. అనుమతులు మంజూరు చేసే సమయంలో సంబంధిత శాఖలు పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ అంశాలను పరిగణలోకి తీసుకున్నాయా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. స్థానికులు, మేధావులు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, గార్డెన్స్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళికతో అనుమతులు ఇవ్వాలని, పార్కింగ్ సౌకర్యం లేని వేదికలకు పెద్ద ఎత్తున కార్యక్రమాలకు అనుమతి నిరాకరించాలని కోరుతున్నారు. ప్రజా రహదారులపై ఇలాంటి అవ్యవస్థ కొనసాగితే సామాన్య ప్రజల ప్రయాణం మరింత క్లిష్టమవుతుందని హెచ్చరిస్తూ, సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జయగిరిలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం





**హసన్‌పర్తి, 22 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామంలో ఆదివారం విషాదకర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బొజ్జ రాధమ్మ నివాస గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. గ్రామస్తుల వివరాల ప్రకారం, రాధమ్మ భర్త యాదగిరి ఐదు సంవత్సరాల క్రితం మరణించగా, ఆమె కూలి పని చేస్తూ జీవనం సాగిస్తోంది. ఆదివారం ఉదయం కూడా ఆమె కూలి పనికి వెళ్లిన సమయంలో మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల మధ్య ఇంట్లో అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగినట్లు తెలిపారు. మంటలు వేగంగా వ్యాపించి ఇల్లు, నిత్యావసర సరుకులు, బట్టలు, అలాగే సుమారు రూ.20,000 నగదు పూర్తిగా కాలిపోయినట్లు సమాచారం. ఘటన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అయితే ఇల్లు పూర్తిగా దగ్ధమవడంతో రాధమ్మ నిరాశ్రయురాలిగా మారింది. సమాచారం అందుకున్న గ్రామస్తులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే తీవ్ర నష్టం సంభవించింది. ఘటనపై సంబంధిత అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఇల్లు కాలిపోయి ఆస్తి నష్టం చవిచూసిన రాధమ్మను ప్రభుత్వం తక్షణమే ఆదుకుని ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దేవాదుల పథకం పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

**గోదావరి జలాలపై శాసనసభలో సమగ్ర చర్చ**





**హైద్రాబాద్, 22 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రాజెక్టు పురోగతిపై ఇంజనీర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దేవాదుల ఇంటేక్ పాయింట్ వద్ద మోటార్లను పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గోదావరి నదీ జలాల వినియోగం, వివాదాలు, ప్రాజెక్టుల నిర్మాణం వంటి అన్ని అంశాలపై శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఒకరోజు సమగ్ర చర్చ నిర్వహిస్తామని తెలిపారు. గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడుతామని పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో చర్చలు ప్రాథమిక దశలో ఉన్నాయని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం, రివర్ మేనేజ్మెంట్ బోర్డులు, ట్రిబ్యునళ్లు లేదా సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. నీటి హక్కుల విషయంలో అనవసర గందరగోళం సృష్టించవద్దని, సహేతుకమైన సూచనలను ప్రభుత్వం స్వీకరిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంపై రూ. 8.11 లక్షల కోట్ల అప్పు భారం ఉన్నప్పటికీ, వచ్చే రెండేళ్లలో ప్రాజెక్టులను పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నామని చెప్పారు. సవరించిన అంచనాలకు మంత్రివర్గ ఆమోదంతో పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు తెలంగాణ ప్రజల ఆస్తులని, వాటిని పునరుద్ధరించి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర విజయవంతంగా సాగిందని, మేడారం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని సీఎం తెలిపారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల అనంతరం మేడారం మరోసారి సందర్శించి సమీక్షిస్తానని పేర్కొన్నారు.

# బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు అరెస్టు

**కిషన్ రెడ్డి ఆగ్రహం**


**బాన్సువాడ, కామారెడ్డిలకు వెళ్లేందుకు ప్రయత్నించిన రామచందర్ రావు**

**ఉదయం నుంచి హౌస్ అరెస్టు, ఆ తర్వాత అరెస్టు చేసిన పోలీసులు**

**రామచందర్ రావు అరెస్టును ఖండించిన కిషన్ రెడ్డి**

**కాటిపల్లి వెంకటరమణారెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావును పోలీసులు అరెస్టు చేశారు. కామారెడ్డి, బాన్సువాడలకు వెళ్లేందుకు ఆయన ప్రయత్నించడంతో తార్నాకలోని ఆయన నివాసం వద్ద పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. రామచందర్ రావు నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. రామచందర్ రావును అరెస్టు చేసిన సమయంలో పోలీసులు, బీజేపీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో రెండు వర్గాల మధ్య ఇటీవల ఘర్షణ జరిగిన నేపథ్యంలో అక్కడకు వెళ్లేందుకు రామచందర్ రావు సిద్ధమయ్యారు. అదే సమయంలో కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ వారు దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ అక్కడకు కూడా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయం నుంచి రామచందర్ రావును గృహ నిర్బంధం చేసిన పోలీసులు, ఆ తర్వాత అరెస్టు చేశారు. రామచందర్ రావు అరెస్టును కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. బాన్సువాడ, కామారెడ్డిలకు ఆయన వెళ్లకుండా అడ్డుకోవడం దారుణమని అన్నారు. కామారెడ్డిలో ఎమ్మెల్యే ఇంటిపై దాడి జరిగిందని, ఇది ఆందోళనకరమని ఆయన అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డిలో గెలిచినందుకు కాటిపల్లి వెంకటరమణారెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు పాల్పడటం సరికాదని అన్నారు.

## ప్రియురాలితో గడిపేందుకు భర్త కిడ్నాప్ డ్రామా..

**ఉప్పల్, జై భీమ్ న్యూస్**

ప్రియురాలితో గడిపేందుకు హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి కిడ్నాప్ డ్రామా ఆడాడు. ఈ ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతాపూర్ డివిజన్ గాంధీనగర్‌లో చోటు చేసుకుంది. జనప్రియ అపార్టుమెంట్‌లో ఉంటున్న పూర్ణచందర్ రావుకు భార్య, తొమ్మిదేళ్ల కూతురు ఉంది. అతను మాదాపూర్‌లోని ఓ పబ్‌లో పని చేస్తున్నాడు. రెండు రోజుల క్రితం రాత్రి స్నేహితులు వచ్చారని చెప్పి తన ఫోన్‌ను ఇంట్లోనే ఉంచి బయట గడియ పెట్టి వెళ్లిపోయాడు. నడుచుకుంటూ వచ్చిన ఇద్దరు అమ్మాయిలు, మరో వ్యక్తితో కలిసి పూర్ణచందర్ రావు వెళ్లిపోయాడు. ఉదయం నిద్రలేచిన భార్య, భర్త కనిపించకపోవడంతో ఆందోళన చెంది అపార్టుమెంట్‌లోని సీసీటీవీ ఫుటేజీ చూసింది. భర్త ఇద్దరు యువతులు, ఒక యువకుడితో కలిసి వెళ్లడంతో కిడ్నాప్‌గా భావించింది. ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే మాదాపూర్ వెళ్లి భర్త పని చేసే పబ్ నిర్వాహకులకు సమాచారం అందించడంతో వారు మాదాపూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలోని ఒక యువతి ఆచూకీ దొరకగా ఆమెను విచారించడంతో అసలు విషయం వెలుగు చూసింది. పబ్‌లో పని చేస్తున్న బెంగాలీ యువతితో గత కొంతకాలంగా సహజీవనం చేస్తున్నాడని తెలిపింది. ఈ క్రమంలో ఆమెతో గడిపేందుకు పబ్‌లో తనతో కలిసి పని చేసే యువతులతో కిడ్నాప్ డ్రామా భర్త ఆడినట్లుగా గుర్తించారు. వారి ఫోన్ నెంబర్ లొకేషన్‌ను పరిశీలించి ఒడిశాలో ఉన్నట్లు గుర్తించారు.

# ఆపరేషన్ కగార్‌లో కీలక పరిణామం

**మావోయిస్టు కీలక నేతలు లొంగుబాటు**

**లొంగిపోయిన మావోయిస్టు నాయకులు దేవ్ జీ, మల్లారెడ్డి**

**తెలంగాణ ఎస్ఐబీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు**

**వీరితో పాటు 16 మంది లొంగుబాటు**



**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'లో కీలక పరిణామం చోటు చేసుకున్నది. మావోయిస్టు కీలక నేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి భద్రతా బలగాలకు సరెండర్ అయ్యారు. దేవ్ జీ మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీగా ఉండగా, రాజిరెడ్డి పొలిట్ బ్యూరో మెంబర్‌గా ఉన్నారు. రెండు రోజుల్లో వారిని మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు. వీరితో పాటు మరో 16 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీ అలియాస్ తిరుపతి తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాకు చెందినవాడు. వీరంతా తెలంగాణ ఎస్ఐబీ ఎదుట సరెండర్ అయ్యారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత సెక్రటరీగా దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి మావోయిస్టు పార్టీకి సారథ్యం వహిస్తున్నారు.

# హిమాయత్‌సాగర్ లో యువకుడి దారుణ హత్య

**మృతుడు టోలిచౌకికి చెందిన వ్యాపారి మహ్మద్ అమీర్‌గా గుర్తింపు**

**హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టారని కుటుంబం ఆరోపణ**

**పాత కక్షల కోణంలో రాజేంద్రనగర్ పోలీసుల దర్యాప్తు**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగరంలో ఓ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ సమీపంలో నిన్న రాత్రి పాక్షికంగా కాలిపోయిన స్థితిలో ఓ యువకుడి మృతదేహం లభ్యమైంది. స్థానికులు మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు, క్లూస్ టీమ్‌తో ఘటనాస్థలికి చేరుకుని కీలక ఆధారాలు సేకరించారు. మృతుడిని టోలిచౌకి ప్రాంతానికి చెందిన వ్యాపారి మహ్మద్ అమీర్‌గా పోలీసులు గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు పథకం ప్రకారమే అమీర్‌ను హత్య చేసి, ఆ తర్వాత ఆధారాలు లేకుండా చేసేందుకు పెట్రోల్ పోసి నిప్పంటించారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పాత కక్షలు లేదా ఇతర కారణాల వల్ల ఈ హత్య జరిగిందా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జగిత్యాల జిల్లాలో అనుమానాస్పద స్థితిలో కాలువలో శవమై తేలిన బీజేపీ నాయకుడు

**జిల్లాలోని పెగడపల్లి మండలం సుద్దపల్లిలో విషాదం**

**ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన రమణారెడ్డి**

**ప్రమాదమా లేక హత్యనా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు**

**జగిత్యాల, జై భీమ్ న్యూస్**



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం సుద్దపల్లిలో బీజేపీ నాయకుడు రమణా రెడ్డి అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ మద్దతుతో పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. గతంలో ఆయన బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా పని చేశారు. మూడు రోజుల క్రితం ఆయనకు సంబంధించి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. రమణారెడ్డి ప్రయాణిస్తున్న బ్రెజ్జా కారు ఎస్సారెస్పీ కాలువలో పడటంతో ఆయన మృతి చెందాడు. ఆయన ఇటీవల క్రిప్టో కరెన్సీతో భారీగా నష్టపోయాడు. మూడు రోజులుగా ఆయన కనిపించకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో ఆయన కారును ఎస్సారెస్పీ కాలువలో గుర్తించి వెలికి తీయగా అందులో రమణారెడ్డి మృతదేహాన్ని ఉంది. ప్రమాదవశాత్తు కారు అందులో పడిందా లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆయన 18వ తేదీ నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారని, దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా ఈ ప్రాంతాన్ని దాటి అతను బయటకు వెళ్లినట్లుగా ఎక్కడా లేదన్నారు. దీంతో ఇదే ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా ఈరోజు ఉదయం కాలువలో పడినట్లు గుర్తించామని అన్నారు. కారును వెలికితీయగా రమణ మృతదేహం లభ్యమైందన్నారు.

# తిరుమలలో భక్తుల రద్దీ ఇలా..

**తిరుమలలో భారీగా కొనసాగుతున్న భక్తుల రద్దీ**

**వైకుంఠం కాంప్లెక్స్ దాటి కృష్ణతేజ గెస్ట్ హౌస్ వరకు క్యూలైన్లు**

**శనివారం శ్రీవారిని దర్శించుకున్న 82,043 మంది భక్తులు**

**తిరుమల, జై భీమ్ న్యూస్**



తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కొండపై భక్తుల రద్దీ భారీగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపలికి విస్తరించాయి. భక్తుల వరుస కృష్ణతేజ గెస్ట్ హౌస్ వరకు చేరింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఉదయం వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం ఒక్కరోజే మొత్తం 82,043 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 32,299 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకోగా, శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.74 కోట్లుగా నమోదైంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# కామారెడ్డి ఘర్షణల ఎఫెక్ట్

**తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు హౌస్ అరెస్ట్**
**కామారెడ్డి, బాన్సువాడ పర్యటనను అడ్డుకున్న పోలీసులు**
**భూవివాదంపై కామారెడ్డిలో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల ఘర్షణ**
**ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు బీజేపీ నేతల అరెస్ట్**

**కామారెడ్డి, జై భీమ్ న్యూస్**



తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావును పోలీసులు ఆదివారం హౌస్ అరెస్ట్ చేశారు. కామారెడ్డిలో నిన్న బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణలు చెలరేగిన నేపథ్యంలో, ఆయన అక్కడికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. బాధితులను పరామర్శించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కామారెడ్డి, బాన్సువాడ పర్యటనకు ఆయన సిద్ధమవుతున్న సమయంలో ఇంటివద్దే నిర్బంధించారు. శనివారం కామారెడ్డిలో భూవివాదానికి సంబంధించిన ఆరోపణలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిపై కాంగ్రెస్ నేత, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భూకబ్జా ఆరోపణలు చేయడంతో వివాదం మొదలైంది. ఈ ఆరోపణలను నిరూపించాలంటూ ఎమ్మెల్యే సవాల్ విసరడంతో ఇరు పార్టీల కార్యకర్తలు పోటాపోటీగా నిరసనలకు దిగారు. ఈ క్రమంలో బీజేపీ ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు కాంగ్రెస్ శ్రేణులు చేరుకోవడంతో ఘర్షణ చెలరేగింది. ఆగ్రహించిన బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ నేత కారును ధ్వంసం చేసి, దాడికి పాల్పడ్డారు. పరిస్థితి చేయిదాటడంతో పోలీసులు రంగప్రవేశం చేసి, లాఠీఛార్జ్ చేసి గుంపును చెదరగొట్టారు. ఇరువర్గాలకు చెందిన పలువురిని అరెస్టు చేయడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని కూడా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో రాంచందర్ రావు పర్యటన ఉద్రిక్తతలను మరింత పెంచుతుందని భావించిన పోలీసులు, ఆయన్ను హైదరాబాద్‌లోనే హౌస్ అరెస్టు చేశారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ సంబంధం ఎఫెక్ట్..

**ప్రియుడితో కలిసి భర్తను కడతేర్చిన భార్య**
**రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఘటన**
**నిద్రిస్తుండగా దిండుతో ఊపిరాడకుండా చేసి భర్తను చంపిన భార్య**
**భార్య రాజేశ్వరి, ప్రియుడు శరత్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు**
**మృతుడి తల్లి ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన దారుణ ఘటన**

**రంగారెడ్డి, జై భీమ్ న్యూస్**



రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో సంచలనం సృష్టించిన కృష్ణ హత్య కేసును పోలీసులు ఛేదించారు. కట్టుకున్న భార్యే తన ప్రియుడితో కలిసి ఈ దారుణానికి పాల్పడినట్లు తేల్చారు. నిద్రిస్తున్న కృష్ణ ముఖంపై దిండు పెట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది. నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామానికి చెందిన నారగూడం కృష్ణ (35), జీడిమెట్లకు చెందిన రాజేశ్వరిని 2018లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. చేవెళ్లలోని చంద్రారెడ్డినగర్‌లో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటున్నారు. ఆరు నెలల క్రితం రాజేశ్వరికి శరత్ అనే యువకుడితో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడి, అది వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయంపై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో కృష్ణను అడ్డు తొలగించుకోవాలని రాజేశ్వరి, శరత్ నిర్ణయించుకున్నారు. గురువారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చిన కృష్ణతో రాజేశ్వరి గొడవపడింది. అతను నిద్రలోకి జారుకున్నాక, ప్రియుడు శరత్‌కు ఫోన్ చేసి పిలిపించింది. ఇద్దరూ కలిసి కృష్ణ కాళ్లు, చేతులు కట్టేసి, ముఖంపై దిండు పెట్టి ఊపిరాడకుండా చేశారు. అనంతరం శరత్ అతని ఛాతీపై బలంగా కొట్టడంతో కృష్ణ మృతి చెందాడు. హత్య తర్వాత ఏమీ తెలియనట్లు నటించిన రాజేశ్వరి, శుక్రవారం ఉదయం తన భర్త పలకడం లేదంటూ ఆసుపత్రికి తీసుకెళ్లింది. అయితే, అప్పటికే కృష్ణ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కృష్ణ మృతిపై అనుమానం వ్యక్తం చేసిన అతని తల్లి అంజమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాజేశ్వరిని విచారించగా అసలు నిజం ఒప్పుకుంది. ఆమె ఇచ్చిన సమాచారంతో ప్రియుడు శరత్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు నిందితులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే నివాసంపై దాడి

**తీవ్రంగా స్పందించిన బండి సంజయ్**
**ప్రశ్నిస్తే దాడులు చేయడమేమిటని ప్రశ్న**
**కాంగ్రెస్, మజ్లిస్ అరాచకాలను అడ్డుకోవడానికి సిద్ధం కావాలని పిలుపు**
**కాంగ్రెస్ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటోందని ఆరోపణ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులు ప్రారంభమయ్యాయని, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు కలిసి అరాచకాలు సృష్టిస్తున్నాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కామారెడ్డిలో కాటిపల్లి వెంకటరమణా రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తతలు, ఎంపీ ఈటల రాజేందర్ హౌస్ అరెస్టు తదితర అంశాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రౌడీ రాజ్యం నడుస్తోందని ఆరోపించారు. ప్రశ్నిస్తే దాడులు చేయడమేమిటని కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల అరాచకాలను అడ్డుకోవడానికి సిద్ధం కావాలని బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో జరిగిన సంఘటనలు ప్రతి ఒక్కరు గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. అధికారంలో ఉన్నామని కాంగ్రెస్ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఇంటిపైనే దాడులు చేయడం అమానుషమని అన్నారు. ఇక సామాన్య ప్రజలకు భద్రత ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. కామారెడ్డిలో అగ్నికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఆత్మరక్షణ కోసం అడ్డుకుంటే దాడి చేశారని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బాన్సువాడలో 70 మందిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. బాన్సువాడలో రాళ్లదాడి చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. మజ్లిస్ పార్టీని కాపాడటానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

# ప్రియురాలితో గడిపేందుకు భర్త కిడ్నాప్ డ్రామా..

**పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య**
**పబ్‌లో పని చేస్తున్న ఉప్పల్‌కు చెందిన పూర్ణచందర్ రావు**
**కొన్నాళ్లుగా బెంగాలి యువతితో సహజీవనం**
**ఆమెతో గడిపేందుకు కిడ్నాప్ డ్రామా ఆడిన భర్త**
**కిడ్నాప్‌గా భావించి పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య**



**ఉప్పల్, జై భీమ్ న్యూస్**

ప్రియురాలితో గడిపేందుకు హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి కిడ్నాప్ డ్రామా ఆడాడు. ఈ ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతాపూర్ డివిజన్ గాంధీనగర్‌లో చోటు చేసుకుంది. జనప్రియ అపార్టుమెంట్‌లో ఉంటున్న పూర్ణచందర్ రావుకు భార్య, తొమ్మిదేళ్ల కూతురు ఉంది. అతను మాదాపూర్‌లోని ఓ పబ్‌లో పని చేస్తున్నాడు. రెండు రోజుల క్రితం రాత్రి స్నేహితులు వచ్చారని చెప్పి తన ఫోన్‌ను ఇంట్లోనే ఉంచి బయట గడియ పెట్టి వెళ్లిపోయాడు. నడుచుకుంటూ వచ్చిన ఇద్దరు అమ్మాయిలు, మరో వ్యక్తితో కలిసి పూర్ణచందర్ రావు వెళ్లిపోయాడు. ఉదయం నిద్రలేచిన భార్య, భర్త కనిపించకపోవడంతో ఆందోళన చెంది అపార్టుమెంట్‌లోని సీసీటీవీ ఫుటేజీ చూసింది. భర్త ఇద్దరు యువతులు, ఒక యువకుడితో కలిసి వెళ్లడంతో కిడ్నాప్‌గా భావించింది. ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే మాదాపూర్ వెళ్లి భర్త పని చేసే పబ్ నిర్వాహకులకు సమాచారం అందించడంతో వారు మాదాపూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలోని ఒక యువతి ఆచూకీ దొరకగా ఆమెను విచారించడంతో అసలు విషయం వెలుగు చూసింది. పబ్‌లో పని చేస్తున్న బెంగాలీ యువతితో గత కొంతకాలంగా సహజీవనం చేస్తున్నాడని తెలిపింది. ఈ క్రమంలో ఆమెతో గడిపేందుకు పబ్‌లో తనతో కలిసి పని చేసే యువతులతో కిడ్నాప్ డ్రామా భర్త ఆడినట్లుగా గుర్తించారు. వారి ఫోన్ నెంబర్ లొకేషన్‌ను పరిశీలించి ఒడిశాలో ఉన్నట్లు గుర్తించారు.

# ఏపీలో భారత్‌నెట్ విస్తరణ

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక ఒప్పందం**
**ఏపీలో భారత్‌నెట్ విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం**
**ప్రాజెక్టు అమలుకు రూ. 2,432 కోట్లు విడుదల చేయనున్న కేంద్రం**
**సుమారు 5 లక్షల గ్రామీణ గృహాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్లు**
**రాష్ట్రవ్యాప్తంగా 13,426 గ్రామ పంచాయతీల్లో ప్రాజెక్టు అమలు**
**ఏపీ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పనులు**



**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలను విస్తరించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక ముందడుగు వేశాయి. అమెండెడ్ భారత్‌నెట్ ప్రాజెక్ట్ (ూాదీ్రూ)ను రాష్ట్రంలో సమర్థంగా అమలు చేసేందుకు ఇరు ప్రభుత్వాల మధ్య ఒక ముఖ్యమైన సహకార ఒప్పందం (వీశీజ) కుదిరింది. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ ప్రాజెక్టు కింద రాష్ట్రానికి రూ. 2,432 కోట్ల నిధులను కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సుమారు 5 లక్షల కుటుంబాలకు ఫైబర్ కనెక్షన్ల ద్వారా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలను అందించడం. దీని అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ూ్రాదీ×ూ) పేరుతో ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (్రూాఎ)ను ఏర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను డిజిటల్ భారత్ నిధి, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సమకూర్చనున్నాయి. కేంద్రం తరపున డిజిటల్ భారత్ నిధి అడ్మినిస్ట్రేటర్ శ్యామల్ మిశ్రా, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐ అండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13,426 గ్రామ పంచాయతీల్లో నెట్‌వర్క్‌ను విస్తరించనున్నారు. ఇందులో భాగంగా, ఇప్పటికే ఫేజ్-× కింద ఉన్న 1,692 పంచాయతీల్లోని నెట్‌వర్క్‌ను ఆధునీకరిస్తారు. అలాగే, ఫేజ్-×× కింద 11,254 గ్రామాల్లో డిజిటల్ కనెక్టివిటీ పనులను పూర్తి చేస్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన 480 గ్రామ పంచాయతీలకు కూడా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించనున్నారు. వీటికి అదనంగా, స్థానిక అవసరాలు, డిమాండ్‌ను బట్టి 3,942 గ్రామాల్లో లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటారు. ప్రాజెక్టు సజావుగా సాగేందుకు అవసరమైన రైట్ ఆఫ్ వే అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన, క్షేత్రస్థాయిలో సమన్వయం వంటి బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుంది. గ్రామాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్ అందుబాటులోకి రావడం ద్వారా డిజిటల్ గవర్నెన్స్, ఆన్‌లైన్ విద్య, టెలిమెడిసిన్, డిజిటల్ చెల్లింపులు, ఈ-గవర్నెన్స్ సేవలు మరింత పటిష్టంగా ప్రజలకు అందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఒప్పందం గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ విప్లవానికి బాటలు వేస్తుందని, సమ్మిళిత అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# లడ్డూ వ్యవహారంలో డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారు: భూమన

**లడ్డూ వివాదంలో ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వైసీపీ ఆరోపణ**
**ఏకసభ్య కమిటీ వేయడం సుప్రీంకోర్టును అవమానించడమేనన్న భూమన**
**తప్పుడు ప్రచారాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఈ కమిటీ అని విమర్శ**

**తిరుపతి, జై భీమ్ న్యూస్**

తిరుపతి లడ్డూ వివాదంలో తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని, దారి మళ్లింపు రాజకీయాలకు పాల్పడుతోందని వైసీపీ విమర్శించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధాలను, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అవకతవకలను ఎండగట్టడంలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఆదివారం నాడు వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. లడ్డూ అంశంపై ఏకసభ్య కమిటీని నియమించడం సుప్రీంకోర్టును అవమానించడమేనని అన్నారు. "లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతు కొవ్వు లేదని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే సీబీఐ సిట్ బృందం స్పష్టంగా నివేదిక ఇచ్చింది. ఇప్పుడు ఆ నివేదికను ప్రశ్నించేలా కమిటీ వేయడం సర్వోన్నత న్యాయస్థానం గౌరవాన్ని సవాలు చేయడమే" అని ఆయన పేర్కొన్నారు. లడ్డూపై చంద్రబాబు, ఆయన అనుకూల మీడియా చేసిన తప్పుడు ప్రచారాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఈ కమిటీని ఏర్పాటు చేశారని భూమన ఆరోపించారు. సిట్ నివేదికతో వారి వాదనలు తప్పని తేలడంతో, ముఖం చాటేసేందుకే ఈ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కమిటీ చట్టపరంగా నిలబడదని ఆయన అభిప్రాయపడ్డారు. "ఈ కుంభకోణానికి మూలమైన హెరిటేజ్, ఇందాపూర్, భోలే బాబా డెయిరీల మధ్య ఉన్న సంబంధాలను మేం బయటపెడుతూనే ఉంటాం" అని కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు, పరకామణి చోరీ కేసులో కొత్తగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, రాజకీయ ప్రత్యర్థులను ఇరికించేందుకు టీటీడీ ప్రయత్నిస్తోందని, ఇది కూడా ప్రజల దృష్టిని మళ్లించే కుట్రలో భాగమేనని ఆయన ఆరోపించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలకు భయపడబోమని, న్యాయపోరాటం చేస్తామని భూమన తేల్చి చెప్పారు.




# కందిపప్పు ఎక్కువగా తింటున్నారా..?



మన రోజువారీ ఆహారంలో కందిపప్పు ముఖ్యమైన భాగం. కానీ ఇటీవల కల్తీ సమస్య పెరుగుతోంది. కేసరి పప్పు అనే విషపూరిత పదార్థాన్ని దీనిలో కలుపుతున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది అంటున్నారు. మన ఆహారంలో ప్రోటీన్ ప్రధానమైన మూలకం. దానిని అందించేవాటిలో పప్పులు ముఖ్యమైనవి. అందులోను కందిపప్పు మన భారతీయ ఆహారంలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ముఖ్యంగా సాంబార్, పప్పు కూరలు తయారీలో కందిపప్పును విరివిగా ఉపయోగిస్తారు. కానీ ప్రస్తుతం దీనిలో కల్తీ ఎక్కువవుతోందనే సమాచారం ఆందోళన కలిగిస్తోంది. కేసరి పప్పు అనే రసాయనాలతో కలిపిన విషపూరిత పప్పును కల్తీ చేస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యానికి హానికరమని, దీని వల్ల తీవ్రమైన నరాల సమస్యలు, క్యాన్సర్ వంటి జబ్బులు వస్తాయని సూచిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన పరిశోధనల్లో మార్కెట్లో లభిస్తున్న కందిపప్పులో కేసరి పప్పును కలుపుతున్నట్లు గుర్తించారు. ఈ కేసరి పప్పు అసలు తినదగినది కాదు. ఇది కలుపు మొక్కల ద్వారా పెరిగే విషపూరిత పదార్థం. దీన్ని తినడం వల్ల ముఖ్యంగా నరాల వ్యవస్థ దెబ్బతింటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని ఎక్కువగా తింటే కాళ్లు, చేతులు నెమ్మదిగా పని చేయకపోవడం, నడవలేకపోవడం లాంటి సమస్యలు వస్తాయి. దీన్ని లాథిరిజం అని అంటారు. దీని ప్రభావం శాశ్వతంగా ఉండే ప్రమాదం ఉంది. అంతేకాకుండా వ్యాపారులు ఈ కల్తీని గుర్తించకుండా ఉండేందుకు టార్ట్రాజిన్ అనే రసాయనాన్ని ఉపయోగిస్తున్నారు. ఇది ఒక రకమైన ఆహార రంగు పదార్థం. దీని వల్ల క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. దీని ప్రభావం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. కేసరి పప్పు కందిపప్పును పోలి ఉంటుంది. అయితే దీని ఆకారం కొద్దిగా చతురస్రాకారంలో ఉంటుంది. కొంతమంది వ్యాపారులు తక్కువ ధరలో లభించే ఈ పప్పును అసలు కందిపప్పులో కలిపి అమ్ముతున్నారు. దీని వల్ల సామాన్య వినియోగదారులకు అసలు పప్పు, కల్తీ పప్పు మధ్య తేడా గుర్తించడం కష్టం అవుతోంది. ఇంట్లోనే ఈ పప్పులో కల్తీ ఉందో లేదో సులభంగా పరీక్షించుకోవచ్చు. దాని కోసం 10 గ్రాముల పప్పులో 25 మి.లీ నీరు పోసి, 5 మి.లీ హైడ్రోక్లోరిక్ ఆమ్లం వేసి చిన్న మంటపై వేడి చేయాలి. ఈ ప్రక్రియలో నీటి రంగు మారితే ఆ పప్పులో కల్తీ ఉందని అర్థం. అదనంగా సహజమైన కందిపప్పు నునుపుగా, గుండ్రంగా ఉంటుంది. అయితే కల్తీ కేసరి పప్పు త్రికోణాకారంలో ఉండే అవకాశం ఉంది. ప్రతిరోజు మనం తినే ఆహార పదార్థాలు మానవ ఆరోగ్యానికి ముప్పు కలిగించకూడదు. కాబట్టి నాణ్యమైన పప్పును మాత్రమే కొనుగోలు చేయాలి. గుర్తింపు పొందిన బ్రాండ్‌లను ఉపయోగించడం ఉత్తమం. మార్కెట్లో తక్కువ ధరకు లభించే నాణ్యత లేని పప్పులను కొనడం మానుకోవాలి.

# పుచ్చకాయలోని తెల్లని భాగం పొరబాటున ఎప్పుడైనా తినేశారా?

చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు. మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. వేసవిలో ప్రకృతి ప్రసాధించిన అద్భుత వరం పుచ్చకాయ. పండ్ల రారాజు మామిడి, లిచీ, పుచ్చకాయ వంటి అన్ని రకాల పండ్లు ఈ కాలంలో అధికంగా వస్తాయి. ముఖ్యంగా వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగించడంలో పుచ్చకాయకు మించిన ప్రత్యామ్నయం మరొకటి లేదు. అయితే మనలో చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు. మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. ఇందులో సిట్రుల్లైన్ అనే ఒక రకమైన అనావశ్యక అమైనో ఆమ్లం ఉంటుంది. పుచ్చకాయలోని తెల్లని భాగం తినడం వల్ల శరీరంలో దీని స్థాయి పెరుగుతుంది. సిట్రులిన్ మన రక్త నాళాలను విస్తరిస్తుంది. యుఎస్ నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం సిట్రుల్లైన్ కండరాలకు ఆక్సిజన్ అందిస్తుంది. ఫలితంగా పనితీరు పెరుగుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ హైపర్‌టెన్షన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. పుచ్చకాయలోని తెలుపు, ఇతర భాగాలు పెద్దలలో అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. పుచ్చకాయ తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు అనేక ప్రయోజనాలను కలిగి ఉంటాయనే సంగతి తెలిసిన విషయమే. ఫైబర్ ప్రేగు కదలికలకు సహాయపడుతుంది. పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు త్వరగా కడుపు నింపుతాయి. ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తాయి. బరువును నియంత్రించడంలో సహాయపడతాయి.



# డయాబెటిస్‌తో బాధపడుతున్నారా?

డయాబెటిస్ రోగులు కొన్నిసార్లు శరీరంలో వాపు సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి సమయంలో ఉల్లిపాయలు తినడం లాభదాయకం. ఈ రోజుల్లో హై బ్లడ్ షుగర్ లేదా డయాబెటిస్ సమస్య చాలా మంది వ్యక్తులలో సాధారణంగా కనిపిస్తోంది. ఈ వ్యాధికి పూర్తి స్థాయి నివారణ లేనప్పటికీ దీనిని నియంత్రణలో ఉంచడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి ప్రజలు అనేక రకాల ఇంటి చిట్కాలను పాటిస్తారు. మందులను ఉపయోగిస్తారు. అయితే, ఉల్లిపాయలు తినడం కూడా డయాబెటిస్ రోగులకు చాలా మేలు చేస్తుందని తెలుసుకోవడం ఆసక్తికరం. ఉల్లిపాయల్లో ఫోలేట్, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఉల్లిపాయలను వంటలో వేసుకుని తినవచ్చు. కానీ పచ్చి ఉల్లిపాయలు తినడం ఇంకా ఎక్కువ ప్రయోజనకరం. ఉల్లిపాయల్లో ఉండే క్వెర్సెటిన్ అనే యాంటీఆక్సిడెంట్ గుణం రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిని తినడం వల్ల శరీరం గ్లూకోజ్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచవచ్చు. ఉల్లిపాయల గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు డయాబెటిస్ రోగులకు ఎంతో మంచివి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచవు. అందుకే పచ్చి ఉల్లిపాయలను నిరభ్యంతరంగా తినవచ్చు. డయాబెటిస్ రోగులు కొన్నిసార్లు శరీరంలో వాపు సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి సమయంలో ఉల్లిపాయలు తినడం లాభదాయకం. ఉల్లిపాయల్లోని సల్ఫర్ సమ్మేళనాలు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో, బరువు తగ్గడంలో కూడా ఉల్లిపాయలు ఉపయోగపడతాయి. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ రోగులకు బరువును నియంత్రణలో ఉంచడం చాలా ముఖ్యం. ఉల్లిపాయలను కూరల్లో




కలిపి తినవచ్చు లేదా సలాడ్‌గా కూడా సేవించవచ్చు. డయాబెటిస్ రోగులకు ఉల్లిపాయలు ఒక సహజమైన, సులభమైన ఆహార ఎంపిక. దీనిని రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంతో పాటు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. అయితే ఏదైనా కొత్త ఆహారాన్ని డైట్‌లో చేర్చే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ముఖ్యంగా డయాబెటిస్‌తో ఇబ్బంది పడేవారు వైద్యులను సంప్రదించాలి.

## ఈ పండ్లు తింటే జీవితంలో గుండె జబ్బులు రావ్..




నేటి కాలంలో ఆరోగ్యంగా ఉండటం పెను సవాలే. మారిన జీవన శైలి, అనారోగ్యకరమైన ఆహారం ఆరోగ్య సమస్యలను పెంచుతున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరినీ హడలెత్తిస్తున్న ప్రధాన సమస్య గుండె సమస్యలు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ దీని బారిన పడుతున్నారు. నేటి కాలంలో గుండె జబ్బులు పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరినీ ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పటికే ఎంతో మంది యువకులు, చిన్న పిల్లలు గుండెపోటుతో మృతి చెందారు. దీనికంతటికీ కారణం మనం తినే ఆహారాలు, మన తప్పుడు దిన చర్యలే కారణం అంటున్నారు నిపుణులు. అందువల్ల, గుండె జబ్బులను ఎలా నివారించాలో నిపుణులు కొన్ని సలహాలు ఇస్తున్నారు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం చాలా అవసరం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దోహదం చేసే 5 రకాల పండ్లు ఇవే. బ్లూబెర్రీస్‌లో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు. ఇవి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. రక్తపోటును తగ్గిస్తుంది. యాపిల్స్ ఫైబర్ కు మంచి మూలం. గుండెకు మేలు చేసే ఆమ్లాలు ఇందులో అధికంగా ఉంటాయి. పెక్టిన్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను సక్రమంగా ఉంచుతుంది. ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దానిమ్మ గుండె ఆరోగ్యానికి మేలు చేసే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. దీన్ని తినడం రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. గుండె సామర్థ్యం పెరుగుతుంది. రక్తపోటు, పిత్త సమతుల్యతను కాపాడుకోవడం సాధ్యమవుతుంది. అవకాడోలు గుండెకు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటాయి. ఇందులో పొటాషియం, విటమిన్ కె అధికంగా ఉంటాయి. ఇందులో ఫోలేట్ అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడో జీర్ణక్రియ, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నారింజలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రిస్తుంది.

## ఈ సమస్యలు ఉన్నవారు ఖర్జూర పండ్లు తినకూడదు..!



ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. ఖర్జూరం తినడం వల్ల ఆరోగ్యానికి సంబంధించిన అనేక తీవ్రమైన సమస్యలు తొలగిపోతాయి. అందుకే ఆరోగ్య నిపుణులు ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో ఖర్జూరాన్ని చేర్చుకోవాలని సలహా ఇస్తారు. నిపుణుల ప్రకారం.. సరైన మోతాదులో సరైన విధానంలో ఈ డ్రై ఫ్రూట్‌ను ఆహార ప్రణాళికలో చేర్చుకుంటే మొత్తం ఆరోగ్యం చాలా వరకు మెరుగుపడుతుంది. అయితే, ఖర్జూరం తినడం వల్ల కొందరి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం కూడా పడవచ్చు. అందువల్ల కొన్ని సందర్భాల్లో ఈ వారు ఖర్జూరాన్ని ఆహారంలో తీసుకోకుండా ఉండాలి. ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. అలాగే, అధిక మోతాదులో ఖర్జూరం తీసుకోవడం వల్ల మీ బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ఊబకాయం నుండి విముక్తి పొందాలనుకుంటే ఖర్జూరం తినడం మానుకోవడం మంచిది. డయేరియా సమస్యతో బాధపడుతున్న రోగులు కూడా ఈ డ్రై ఫ్రూట్‌ను తినకుండా ఉండాలి. ఖర్జూరంలో ఉండే కొన్ని పదార్థాలు డయేరియా సమస్యను మరింత పెంచే పని చేస్తాయి. అంతేకాకుండా అధిక మోతాదులో ఖర్జూరం తినడం వల్ల మలబద్ధకం సమస్య కూడా పెరగవచ్చు. గర్భం దాల్చిన సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఇలాంటి పరిస్థితిలో గర్భిణీ స్త్రీలు కూడా ఎక్కువగా ఖర్జూరం తినకూడదు. వైద్యుడి సలహా లేకుండా ఈ డ్రై ఫ్రూట్‌ను తినకపోవడమే మంచిది. అంతేకాకుండా ఖర్జూరం తినడం వల్ల అలర్జీ ఉంటే ఈ డ్రై ఫ్రూట్‌ను మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. ఖర్జూరం తినడం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అలాగే కొన్ని పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. దీన్ని సమతుల్యంగా తీసుకుంటే శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరంగా చూద్దాం!

## రాత్రి భోజనంలో అన్నం తింటున్నారా?



దాదాపు ప్రతి ఇంటిలోనూ అన్నం ప్రధాన ఆహారం. చాలా మంది మధ్యాహ్నం, రాత్రి భోజనానికి అన్నం తినడానికి ఇష్టపడతారు. కానీ రాత్రిపూట అన్నం తినడం ఆరోగ్యానికి మంచిదా? అనే సందేహం పలువురికి ఉంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బియ్యం మన శరీరానికి శక్తిని, అవసరమైన పోషకాలను అందిస్తున్నప్పటికీ రాత్రిపూట ఆలస్యంగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. బియ్యంలో సాధారణంగా కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది శరీరానికి శక్తిని ఇస్తుంది. అయితే రాత్రిపూట మన శారీరక శ్రమ చాలా తక్కువగా ఉంటుంది కాబట్టి, కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు పేరుకుపోతాయి. అంతేకాకుండా నిద్రలో శరీర జీవక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల అదనపు కేలరీలను బర్న్ చేయడం కష్టమవుతుంది. ఇది కాలక్రమేణా బరువు పెరగడానికి దారితీస్తుంది. తెల్ల బియ్యం అధిక గ్లైసెమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. దీని అర్థం ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ముఖ్యంగా మధుమేహం లేదా ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి రాత్రి భోజనంలో అన్నం తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. కాలక్రమేణా ఇది టైప్ 2 డయాబెటిస్, ఇతర జీవక్రియ రుగ్మతల ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి, మంచి ఆహారాన్ని ఎంచుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి మంచి మార్గం. చాలా మందికి రాత్రి భోజనంలో అన్నం తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. అంతేకాకుండా బియ్యంలోని కార్బోహైడ్రేట్లు జీర్ణక్రియను నెమ్మదింపజేస్తాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో జీర్ణక్రియ సరిగా లేని వారికి, రాత్రి భోజనానికి అన్నం తినడం వల్ల ఆమ్లత్వం, ఆపాన వాయువు ఏర్పడతాయి. ఇది మీ నిద్రను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. బియ్యంలో నిద్రను ప్రోత్సహించే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉండటం వల్ల ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రాత్రిపూట క్రమం తప్పకుండా అన్నం తినడం వల్ల పొట్ట దగ్గర కొవ్వు పెరుగుతుంది. తెల్ల బియ్యంలో శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇందులో ఫైబర్ తక్కువగా ఉంటుంది. దీనిని అధికంగా తీసుకోవడం వల్ల బొడ్డు చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. బియ్యం బదులుగా ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోవచ్చు. రాత్రిపూట రోటీ లేదా చపాతీ, రాగి, కూరగాయల సూప్ వంటి ఆహారాలు తినడానికి ప్రయత్నించాలి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా



# మహిళల డ్రెస్సింగ్ వివాదం..

**మరోసారి స్పందించిన నటుడు శివాజీ**
**ఆరోజు మాట్లాడే సమయంలో రెండు పదాలు పొరపాటున దొర్లాయని వెల్లడి**
**గతంలోనూ ఇదే విషయం చెప్పానన్న నటుడు శివాజీ**
**ఆరోజు అలా ఎందుకు మాట్లాడానో తెలియడం లేదన్న శివాజీ**

మహిళల డ్రెస్సింగ్ విషయంలో కొద్ది నెలల క్రితం తాను చేసిన వ్యాఖ్యలపై నటుడు శివాజీ మరోసారి స్పందించారు. మహిళల వేషదారణ విషయంలో ఆ రోజు తాను మాట్లాడిన సమయంలో రెండు పదాలు పొరపాటున దొర్లాయని అన్నారు. అవి వాడకుండా ఉండాల్సిందని తెలిపారు. ఇదే మాటను తాను గతంలో చెప్పానని, ఇప్పుడు కూడా చెబుతున్నానని అన్నారు. నేను ఎప్పుడు కూడా అదుపు తప్పి మాట్లాడలేదని శివాజీ అన్నారు. అయితే ఆ రోజు అలా ఎందుకు మాట్లాడానో తనకు తెలియడం లేదని వ్యాఖ్యానించారు. అన్ని రోజులు మనవి కాదని మరోసారి అర్థమైందని అన్నారు. ఆ పదాలు ఎందుకు మాట్లాడానా అని నాకే కాస్త ఇబ్బందిగా అనిపించిందని పేర్కొన్నారు. ఆ సమయంలో తాను మానసిక సంఘర్షణకు గురయ్యానని, మూడు రోజులు నిద్ర కూడా పోలేదని గుర్తుచేసుకున్నారు. ఇప్పటి వరకు కొన్ని వందల ప్రెస్ మీట్లు, డిబేట్‌లలో మాట్లాడినా ఎప్పుడూ నోరు జారలేదని పేర్కొన్నారు. ఆరోజు మాత్రం అనుకోకుండా అలా జరిగిపోయిందని అన్నారు. తాను యాంకర్ అనసూయను కూడా ఏమీ అనలేదని వెల్లడించారు. ఆమెతో తనకు పరిచయం కూడా అంతగా లేదని పేర్కొన్నారు. అనసూయను గతంలో ఎప్పుడో ఒకసారి ఇంటర్వ్యూ చేశానని, అంతకుమించి పెద్దగా పరిచయం లేదని తెలిపారు. ఆమె అంటే తనకు గౌరవం ఉందని తెలిపారు. మగవారు ఎవరు కూడా ఆడవారిని కావాలని ఉద్దేశపూర్వకంగా కించపరచాలని అనుకోరని వ్యాఖ్యానించారు. తనకు తెలిసిన వాళ్లే మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారని తెలిసి షాకయ్యానని శివాజీ అన్నారు. తనపై ఎవరు ఫిర్యాదు చేశారో తెలుసని, వారి పేర్లు బయటకు చెప్పలేనని, అలా చెప్పడం కరెక్టు కాదని పేర్కొన్నారు. తనపై ఫిర్యాదు చేసినప్పటికీ వారంటే తనకు ఇప్పటికీ గౌరవం ఉందని శివాజీ అన్నారు.

# 70వ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్

**ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, నటిగా నివేతా థామస్**
**కొచ్చి వేదికగా 70వ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ ప్రదానోత్సవం**
**అత్యధికంగా పుష్ప 2 చిత్రానికి అవార్డులు**
**ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, సహాయ నటుడిగా అమితాబ్ బచ్చన్**



70వ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ ప్రదానోత్సవం కొచ్చి వేదికగా అట్టహాసంగా జరిగింది. దక్షిణాది చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఈ వేడుకకు హాజరయ్యారు. 'పుష్ప 2: ది రూల్' కోసం ఉత్తమ నటుడు (తెలుగు) అవార్డును అల్లు అర్జున్ అందుకున్నారు. అల్లు అర్జున్‌కు ఇది ఏడవ ఫిల్మ్ ఫేర్ అవార్డు కావడం గమనార్హం. మెగాస్టార్ చిరంజీవి పేరిట ఉన్న దీర్ఘకాల రికార్డును అల్లు అర్జున్ సమం చేశారు. '35: చిన్న కథ కాదు' చిత్రానికి గాను నివేతా థామస్ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది. 'పుష్ప-2' సినిమాకు ఎక్కువ అవార్డులు వచ్చాయి. టాలీవుడ్‌కు పలు అవార్డులు దక్కాయి. ఉత్తమ చిత్రం: పుష్ప 2 ఉత్తమ దర్శకుడు: సుకుమార్ (పుష్ప 2) ఉత్తమ మ్యూజిక్ ఆల్బమ్: పుష్ప 2 ఉత్తమ సహాయ నటుడు: అమితాబ్ బచ్చన్ (కల్కి2898 ఏడీ) ఉత్తమ సహాయ నటి: అంజలి (గ్యాంగ్ ఆఫ్ గోదావరి) ఉత్తమ పరిచయ దర్శకుడు: యదు వంశీ (కమిటీ కుర్రోళ్లు) ఉత్తమ పరిచయ నటి: నయన్ సారిక (గం గం గణేశా) ఉత్తమ సాహిత్యం: చుట్టమల్లే చుట్టేస్తోంది (దేవర) ఉత్తమ గాయకుడు: శ్రీకృష్ణ (కుర్చీ మడతపెట్టె, గుంటూరు కారం) ఉత్తమ గాయని: శిల్పారావు (చుట్టమల్లె చుట్టేస్తోంది) ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: నితిన్ జిహానీ (కల్కి 2898 ఏడీ), మకృష్ణ, మోనిక (పుష్ప2) ఉత్తమ కొరియోగ్రాఫర్: శేఖర్ మాస్టర్ (కుర్చీ మడతపెట్టి) ఉత్తమ చిత్రం (క్రిటిక్స్): లక్కీ భాస్కర్ ఉత్తమ నటుడు (క్రిటిక్స్): తేజ సజ్జా ఉత్తమ నటి (క్రిటిక్స్): కాజల్ అగర్వాల్ (సత్యభామ).



# ఆయనే నాకు సెకండ్ లైఫ్ ఇచ్చారు: వరలక్ష్మి శరత్ కుమార్

**డైరెక్టర్ గా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన వరలక్ష్మి**
**'సరస్వతి' సినిమాతో దర్శకురాలిగా మారిన వరలక్ష్మి**
**గోపీచంద్ మలినేని తనకు లైఫ్ ఇచ్చారని వ్యాఖ్య**

తన విలక్షణ నటనతో ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించుకున్న నటి వరలక్ష్మి శరత్‌కుమార్. సీనియర్ నటుడు శరత్ కుమార్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి వచ్చిన వరలక్ష్మి... ఆ తర్వాత ఇండస్ట్రీలో తన కాళ్లపై తాను నిలబడింది. ఇప్పుడు దర్శకురాలిగా తన సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించింది. డైరెక్టర్ గా తన మొదటి చిత్రం 'సరస్వతి'తో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ... "డైరెక్టర్ గోపీచంద్ మలినేని సార్ నా గురువు, మెంటార్, గైడ్. ఆయన కారణంగానే నేను ఈ రోజు ఇక్కడ ఉన్నాను. ఆయనే నాకు సెకండ్ లైఫ్ ఇచ్చారు" అంటూ ఆమె భావోద్వేగానికి గురైంది. ఇండస్ట్రీలో అమ్మాయిలు సర్వైవ్ అవడం చాలా కష్టమని, వారికి సపోర్ట్ ఇవ్వాలని ఆమె కోరింది. కనబడకుండా పోయిన కూతురి కోసం ఒక అమ్మ ఎంత దూరం వెళుతుందో చూపించే కథాంశంతో 'సరస్వతి' తెరకెక్కుతోంది. ఈ సినిమాలో వరలక్ష్మితో పాటు ప్రియమణి, ప్రకాశ్ రాజ్ తదితరులు నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. దోసా డైరీస్ బ్యానర్ పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు.